నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

బెల్, పంచకులలో ఇంజినీర్ పోస్టులు

పంచకులలోని ప్రభుత్వరంగ సంస్థ- భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్.. 57 పోస్టుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

1. ట్రైనీ ఇంజినీర్: 36
2. ప్రాజెక్ట్ ఇంజినీర్/ ఆఫీసర్: 21

విభాగాలు: ఎలక్ట్రానిక్స్, మెకానికల్, సివిల్, హెచ్ఆర్.
అర్హత: సంబంధిత విభాగంలో బీఈ, బీటెక్, ఎంబీఏ, ఎంఎస్‌డబ్ల్యూ, పీజీహెచ్ఆర్ఎంతో పాటు పని అనుభవం.
వయసు: 01-08-2023 నాటికి ట్రైనీ ఇంజినీర్‌కు 28 ఏళ్లు; ప్రాజెక్ట్ ఇంజినీర్‌కు 32 సంవత్సరాలు మించకూడదు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా.
దరఖాస్తు ఫీజు: ప్రాజెక్ట్ ఇంజినీర్‌కు రూ.472; ట్రైనీ ఇంజినీర్‌కు రూ.177.
ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, దరఖాస్తుకు చివరి తేదీ: 26.08.2023.
వెబ్‌సైట్: https://bel-india.in/

ప్రవేశాలు

ఎయిమ్స్ రాయ్‌పుర్‌లో ఎంపీహెచ్ ప్రోగ్రామ్

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పుర్‌లోని ఎయిమ్స్.. రెండేళ్ల మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

సీట్లు: 06
అర్హత: ఎంబీబీఎస్, బీడీఎస్, బీఏఎంఎస్, బీఎన్‌వైఎస్, బీయూఎంఎస్, బీఎస్ఎంఎస్, బీఈ, బీటెక్, బీవీఎస్సీ, నర్సింగ్ సైన్సెస్, ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, ఫార్మసీ కోర్సుల్లో ఒకటి. లేదా పీజీ (స్టాటిస్టిక్స్/ బయోస్టాటిస్టిక్స్/ డెమోగ్రఫీ/ పాపులేషన్ స్టడీస్/ న్యూట్రిషన్/ సోషియాలజీ/ ఎకనామిక్స్/ సైకాలజీ/ ఆంత్రోపాలజీ/ సోషల్ వర్క్/ మేనేజ్‌మెంట్/ లా) .
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా.
దరఖాస్తు రుసుము: జనరల్/ ఓబీసీ కేటగిరీకి రూ.1500. ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీకి రూ.1200. దివ్యాంగ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది.
దరఖాస్తుకు చివరి తేదీ: 25.08.2023.
పరీక్ష తేదీ: 10.09.2023.
వెబ్‌సైట్: https://www.aiimsraipur.edu.in/

వైకుంఠ మెహతా సంస్థలో పీజీ డిప్లొమా

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్‌మెంట్- పీజీ డిప్లొమాలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

కోర్సు: పీజీ డిప్లొమా ఇన్ కోఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ (పీజీడీసీబీఎం) **మొత్తం సీట్లు:** 30
కోర్సు వ్యవధి: 36 వారాలు.
అర్హత: గుర్తింపు పొందిన వర్సిటీ నుంచి బ్యాచిలర్ డిగ్రీ. సహకార సంస్థలు/ ప్రభుత్వ శాఖలు/ సహకార బ్యాంకుల్లో పని అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుంది.
వయసు: 50 ఏళ్లు మించకూడదు.
దరఖాస్తుకు చివరి తేదీ: 30-08-2023.
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/

ఏయూ దూరవిద్యలో ఆన్‌లైన్ డిగ్రీ, పీజీ

విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఆన్‌లైన్ విధానంలో కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

1. **ఆన్‌లైన్ యూజీ:** బీఏ (హెచ్ఈపీ), బీకాం, బీకాం (అకౌంటెన్సీ) వ్యవధి: మూడేళ్లు
2. **ఆన్‌లైన్ పీజీ:** ఎంఏ (ఎకనామిక్స్/ హెచ్ఆర్ఎం/ జేఎంసీ/ ఇంగ్లిష్/ పొలిటికల్ సైన్స్/ సోషియాలజీ), ఎంకాం, ఎంబీఏ, ఎంసీఏ. వ్యవధి: రెండేళ్లు
3. **అప్రెంటిన్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ:** బీకాం, బీఏ, ఎంకాం, ఎంఏ (ఎకనామిక్స్/ పొలిటికల్ సైన్స్)

అర్హత: కోర్సును బట్టి సంబంధిత విభాగంలో ఇంటర్మీడియట్, డిగ్రీ.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 31-08-2023
వెబ్‌సైట్: https://www.andhrauniversity.edu.in/

జేఎన్‌టీయూ కాకినాడలో ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ

కాకినాడలోని జేఎన్‌టీయూ స్పాన్సర్డ్ విభాగంలో ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. కాకినాడ, నరసరావుపేట క్యాంపస్‌లలో ప్రవేశాలు కల్పిస్తారు.
సీట్లు: ఎంటెక్‌కు సంబంధించి ఒక్కో స్పెషలైజేషన్‌లో 5 సీట్లు, ఎంసీఏ ప్రోగ్రామ్‌లో 5 సీట్లు, ఎంబీఏ ప్రోగ్రామ్‌లో 9 సీట్లు ఉన్నాయి.
అర్హత: ప్రోగ్రామ్‌ను అనుసరించి 50% మార్కులతో బ్యాచిలర్ డిగ్రీ. రిజర్వ్‌డ్ కేటగిరీల వారికి 45% మార్కులు. గేట్ 2023/ జీప్యాట్ 2023/ ఐసెట్ 2023/ పీజీఈసెట్ 2023 ర్యాంకు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, గేట్ 2023/ జీప్యాట్ 2023/ ఐసెట్ 2023/ పీజీఈసెట్ 2023 ర్యాంకు, పని అనుభవం, కౌన్సెలింగ్ ఆధారంగా.
దరఖాస్తు ఫీజు: రూ.1000. **దరఖాస్తుకు చివరి తేదీ:** 31-08-2023.
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: డైరెక్టర్, అడ్మిషన్స్, జేఎన్‌టీయూ కాకినాడ. **వెబ్‌సైట్:** https://www.jntuk.edu.in/

ఇంటర్వ్యూ

కేవీకే పాలెంలో యంగ్ ప్రొఫెషనల్ పోస్టులు

నాగర్‌కర్నూల్ జిల్లా పాలెంలోని కృషి విజ్ఞాన కేంద్రం కాంట్రాక్ట్ ప్రాతిపదికన 6 యంగ్ ప్రొఫెషనల్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- యంగ్ ప్రొఫెషనల్-1: 05
- యంగ్ ప్రొఫెషనల్-2: 01

అర్హత: డిప్లొమా/ డిగ్రీ/ పీజీ (అగ్రికల్చర్ సైన్సెస్)తో పాటు పని అనుభవం. **ఇంటర్వ్యూ తేదీ:** 24.08.2023.
స్థలం: కృషి విజ్ఞాన కేంద్రం, పాలెం.
వెబ్‌సైట్: https://www.pjtsau.edu.in/

అప్రెంటిస్‌షిప్

హెచ్‌ఏఎల్‌లో 1,060 ట్రేడ్ అప్రెంటిస్‌లు

బెంగళూరులోని హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్), టెక్నికల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్‌లో 1060 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ట్రేడ్స్: ఫిట్టర్, టర్నర్, మెషినిస్ట్, ఎలక్ట్రీషియన్, వెల్డర్, సీవోపీఏ, ఫౌండ్రీ-మ్యాన్, షీట్ మెటల్ వర్కర్.
అర్హత: పదోతరగతితో పాటు కర్ణాటక రాష్ట్రంలోని గుర్తింపు పొందిన ఐటీఐల నుంచి క్రాఫ్ట్స్‌మెన్ ట్రైనింగ్ స్కీంలో ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: పదో తరగతి మార్కులు (70% వెయిటేజీ), సీటీఎస్ ఐటీఐ పరీక్ష (30% వెయిటేజీ) మార్కుల ఆధారంగా.
టీటీఐ/ హెచ్ఏఎల్‌లో దరఖాస్తుకు చివరి తేదీ: 31-08-2023.
వెబ్‌సైట్: https://hal-india.co.in/

బ్యాంకుకు వెళ్లకుండానే సులువుగా విద్యా రుణం!

బ్యాంకు నుంచి విద్యా రుణం తీసుకోవడమంటే మాటలా! అవసరమైన పత్రాలెన్నో సమర్పించాలి. మంజూరవటం కోసం ఎన్ని రోజులు ఎదురుచూడాలో తెలియదు. ఇంత కష్టపడ్డా చివరికి విద్యారుణం వస్తుందో రాదో కూడా తెలియదు. ఇలాంటి సమస్యలు మీకూ అనుభవమా? మరి బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా.. దరఖాస్తు చేసిన పదిహేను రోజుల్లోనే తక్కువ వడ్డీతో రుణం మంజూరయ్యే వీలుంటే? అద్భుతంగా ఉంటుంది కదా? అయితే 'విద్యాలక్ష్మి' వివరాలను తెలుసుకోవాల్సిందే!

డాక్టర్ కావాలనేది సమత చిరకాల లక్ష్యం. ఇంటర్ బైపీసీలో మంచి మార్కులూ, నీట్‌లో మేటి ర్యాంకునూ సాధించింది. కానీ ఆర్థిక సమస్యల కారణంగా ఎంబీబీఎస్‌లో సీటు సాధించడం ఇక అసాధ్యమనే అనుకుంది. సరిగ్గా ఆ సమయంలో 'విద్యాలక్ష్మి' రుణం గురించి చెప్పారెవరో. ఆ తర్వాత దానికి దరఖాస్తు చేయడం కలల కోర్సులో చేరిపోవడం వెంటవెంటనే జరిగిపోయాయి.

ఐఐటీలో ఇంజినీరింగ్ చదవాలని ఆశపడ్డాడు చైతన్య. అందుకు తగ్గట్టే కష్టపడి చదివాడు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మంచి ర్యాంకు సాధించినా.. ఆర్థిక సమస్యల వల్ల తన అభిలాషను సాకారం చేసుకోవడం సాధ్యం కాదని నిరాశపడ్డాడు. అప్పుడే అధ్యాపకుల ద్వారా విద్యాలక్ష్మి పథకం గురించి తెలుసుకుని వెంటనే దరఖాస్తు చేసుకున్నాడు. ఐఐటీలో ఇంజినీరింగ్ సీటు సంపాదించాడు. ఇలా ఎంతో మంది విద్యార్థుల లక్ష్యసాధనకు తానున్నానంటూ తోడ్పడుతోంది విద్యాలక్ష్మి పథకం.

మూడు రకాలు...

విద్యార్థులకు సులువుగా, అతి తక్కువ వడ్డీతో.. ఎలాంటి హామీ అవసరం లేకుండా.. విద్యా రుణం అందించాలనే ఆలోచనతో కేంద్రప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ 2015-16 ఆర్థిక సంవత్సరంలో 'విద్యాలక్ష్మి పోర్టల్'ను ప్రారంభించింది. విద్యారుణం కావాలంటే సాధారణంగా అభ్యర్థే బ్యాంకుకు వెళ్లాలి. కానీ ఈ పథకం ప్రత్యేకత ఏమిటంటే... అభ్యర్థి బ్యాంకుకు వెళ్లాల్సిన అవసరమే ఉండదు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తే సరిపోతుంది. ఒక్కసారి దరఖాస్తు చేస్తే.. మూడు బ్యాంకుల్లో మూడు రకాల విద్యారుణాలకు దరఖాస్తు చేసుకున్నట్టే. ఈ రుణాల్లో మూడు రకాలుంటాయి.

- రూ.4 లక్షలలోపు
- రూ.4 లక్షల నుంచి రూ. 7.5 లక్షల లోపు
- రూ.7.5 లక్షలపైన.

వీటిపై వడ్డీ కూడా మిగతా విద్యా రుణాలతో పోలిస్తే తక్కువ. పైగా ఎలాంటి హామీ లేకుండా రుణం సౌకర్యం పొందొచ్చు. రూ.7.50 లక్షల రుణం వరకూ హామీ అవసరం ఉండదు. అయితే ఈ హామీరహిత రుణాన్ని పొందడానికి విద్యార్థి కుటుంబ వార్షికాదాయం రూ.4.50 లక్షల లోపు ఉండాలి.

ఏ సర్టిఫికెట్లు అవసరం?

- విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లు. ఉదా: పదో తరగతి, ఇంటర్, డిగ్రీ.
- చివరిసారిగా చదివిన కోర్సుకు చెందిన ఉత్తీర్ణత పత్రం.
- చేరబోయే కోర్సుకు సంబంధించిన అడ్మిషన్ పత్రాలు.
- కుటుంబ వార్షికాదాయ ధ్రువీకరణ పత్రం.

ఈ సర్టిఫికెట్లు అన్నింటినీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. అలాగే ఫస్ట్‌క్లాస్‌లో పాసైనవాళ్లు లేదా నిర్దిష్ట శాతం మార్కులు సాధించినవాళ్లే దరఖాస్తు చేయాలనే నియమం ఏదీ లేదు. రుణానికి దరఖాస్తు చేయడానికి ముందు ఏడాది చదివిన కోర్సు పాసైతే చాలు. అలాగే దరఖాస్తుకు గడువు తేదీ కూడా లేదు. విద్యార్థుల అవసరాలను బట్టి ఏడాది పొడవునా ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తు ఎలా?

ముందుగా వెబ్‌సైట్ లింకులోకి వెళ్లి.. పేరు, మొబైల్ నంబర్, ఈమెయిల్ ఐడీ, చిరునామా.. లాంటి వివరాలతో రిజిస్టర్ చేసుకోవాలి. తర్వాత కామన్ ఎడ్యుకేషన్ లోన్ అప్లికేషన్ ఫామ్ (సీఈఎల్ఏఎఫ్)ను పూర్తిచేయాలి. అన్ని రకాల విద్యారుణాలకూ ఇది సరిపోతుంది. తర్వాత అవసరమైన సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి.

- ఒక విద్యార్థి ఒక్క దరఖాస్తును మాత్రమే పంపాలి.
- అప్లికేషన్ స్టేటస్‌ను విద్యాలక్ష్మి పోర్టల్‌లో బ్యాంక్ అప్‌డేట్ చేస్తుంది.
- రుణం మంజూరైందీ లేనిదీ పదిహేను రోజుల్లోనే తెలిసిపోతుంది.
- ఒక్కోసారి దరఖాస్తును 'ఆన్ హోల్డ్'లో పెడతారు. అలాంటప్పుడు అవసరమైన అదనపు సమాచారాన్నీ లేదా సర్టిఫికెట్లను అభ్యర్థి అప్‌లోడ్ చేయాలి. ఈ విషయాన్ని పోర్టల్‌లోని డాష్‌బోర్డ్‌లో చూసి విద్యార్థి తెలుసుకోవచ్చు.
- రుణం మంజూరైన విషయాన్నీ ఇదేవిధంగా పోర్టల్‌లోని డాష్‌బోర్డ్‌లో తెలియజేస్తారు.
- రుణం మొత్తాన్ని నేరుగా విద్యార్థి బ్యాంకు అకౌంట్‌లోనే జమ చేస్తారు.

వెబ్‌సైట్: https://www.vidyalakshmi.co.in

ముఖ్యమైన రుణాలు

వివిధ రకాల రుణాలు అందుబాటులో ఉన్నప్పటికీ వీటిలో ఐదు ముఖ్యమైనవి.

1. **టెక్నికల్ కోర్సెస్ లోన్:** ఇంజినీరింగ్ లాంటి టెక్నికల్ కోర్సులు చదివేవారికి.
2. **ఒకేషనల్ కోర్సెస్ లోన్:** వృత్తి విద్యా సంబంధమైన కోర్సులు చదివేవారికి.
3. **ప్రొఫెషనల్ డిగ్రీస్ లోన్:** ఎంబీబీఎస్, ఆర్కిటెక్చర్, లా, చార్టర్డ్ అకౌంటెన్సీ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసేవారికి.
4. **డిగ్రీ ప్రోగ్రామ్స్ లోన్:** అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సుల విద్యార్థులకు.
5. **స్టడీస్ అబ్రాడ్ లోన్:** విదేశాల్లో ఉన్నత విద్య చదవాలనుకునేవారికి.

మంజూరు చేసే రుణంలో చదువుకోవడానికి అయ్యే ఖర్చులు మాత్రమే కాకుండా ట్యూషన్ ఫీజు, వసతి, రవాణా ఖర్చులన్నింటినీ కలుపుతారు. రుణాలను మంజూరు చేయడానికి సాధారణంగా ప్రాసెసింగ్ ఛార్జీలు అవసరమవుతుంటాయి. కానీ ఇక్కడ దరఖాస్తు ఫీజు, ప్రాసెసింగ్ ఛార్జీలు ఏమీ ఉండవు. అంతా పారదర్శకంగానే ఉంటుంది.

వడ్డీ రేటు తక్కువ. అయితే ఈ రేటు అన్ని బ్యాంకులకూ ఒకే విధంగా ఉండదు. స్కీములు, బ్యాంకులను బట్టి వడ్డీ రేటులో తేడా ఉంటుంది.

ఇంజినీరింగ్ కాకుండా...

ఇంటర్ (ఎంపీసీ) చదువుతున్నాను. ఇంజినీరింగ్ కాకుండా ఇంకా ఏ కోర్సులు చదవొచ్చు? ఆర్థిక సమస్యల కారణంగా త్వరగా ఉద్యోగం సాధించాల్సిన అవసరముంది. ఏ సబ్జెక్టులతో డిగ్రీ చేస్తే మంచిది? – రూప

■ ఇంటర్ ఎంపీసీ చదివిన తరువాత ఇంజినీరింగ్ కాకుండా చాలా కోర్సులు అందుబాటులో ఉన్నాయి. మీరు త్వరగా ఉద్యోగంలో స్థిరపడాలని అనుకొంటున్నారు కాబట్టి, ఏదైనా ప్రొఫెషనల్ కోర్సు చేయండి. బీబీఏ (జనరల్), బీకాం(కంప్యూటర్స్), బీకాం (ప్రొఫెషనల్), బీఎస్సీ (డేటా సైన్స్), బీబీఏ (బిజినెస్ అనలిటిక్స్), బీబీఏ (టూరిజం), బీసీఏ లాంటి కోర్సులతో త్వరగా ఉపాధికి వీలుంటుంది. మీకు బోధన రంగంపై ఆసక్తి ఉంటే రెండు సంవత్సరాల వ్యవధి ఉన్న డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కూడా చేయొచ్చు. డిగ్రీతో పాటు బీఈడీ కలిపి చేయాలనుకుంటే, నాలుగు సంవత్సరాల వ్యవధి కల ఇంటిగ్రేటెడ్ టీచర్ ప్రోగ్రాం (బీఎస్సీ ఎడ్) చేయొచ్చు.

ఆసక్తి ఉంటే హోటల్ మేనేజ్‌మెంట్, ఫ్యాషన్ టెక్నాలజీ లాంటి కోర్సుల గురించీ ఆలోచించండి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

నెట్‌వర్క్.. పెంచుకుంటున్నారా?

▲ నిజానికి జాగ్రత్తగా ప్రణాళిక ప్రకారం చేయాలే కానీ ఇదేమంత కష్టమైన పని కాదు. స్థిరంగా అమలుచేయడం ద్వారా చక్కటి అవకాశాలు తయారుచేసుకోవచ్చు. అయితే నిరంతరం సమాచారాన్ని సేకరించుకోవడం, ఆలోచనలు పంచుకోవడం, కాంటాక్ట్స్ మెయింటెయిన్ చేయడం అవసరం. నెట్‌వర్కింగ్‌లో ఎదుటివారు మనల్ని గుర్తించే అవకాశం ఇవ్వడం ప్రధానం.

"మనకేం తెలుసనేది కాదు.. మనకెవరు తెలుసు అనేది ముఖ్యం' అనే సూత్రం నెట్‌వర్కింగ్‌లో ప్రధానపాత్ర పోషిస్తుంది. నిజానికి ఇప్పుడు చాలామంది విద్యార్థులకు నెట్‌వర్కింగ్ ప్రాధాన్యం గురించి చివరిదాకా తెలియడం లేదు. ఇప్పుడిప్పుడే కొన్ని కాలేజీలు ఈ అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సమయాన్ని వెచ్చిస్తున్నాయి. ఉద్యోగావకాశాలు అందుకునేందుకు పోటీ అధికంగా ఉంటున్న ఈరోజుల్లో.. ప్రతి చిన్న అంశం విద్యార్థికి ఉపకరిస్తుందనే అంశాన్ని విస్మరించకూడదు. అందుకే నెట్‌వర్కింగ్‌పై తగిన శ్రద్ధ అవసరం.

కాలేజీ పూర్తవ్వడానికీ, ఉద్యోగంలో చేరడానికీ మధ్య ప్రతి విద్యార్థికీ కొంత సమయం ఉంటుంది. అయితే ఈ సమయం ఎలా గడుస్తుంది అనేది మాత్రం వారి కృషి మీద ఆధారపడి ఉంటుంది. ఎంత జాగ్రత్తగా కెరియర్‌ను ప్లాన్ చేసుకుని, ఎంత బాగా నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకోగలిగితే అంతటి మెరుగైన అవకాశాలు పొందవచ్చు. లేకపోతే మాత్రం ఇబ్బందులు తప్పవు. నెట్‌వర్కింగ్ ఎలా చేయాలో, దీని వల్ల కలిగే లాభాలేంటో ఇంకా పరిశీలిస్తే..

▲ క్లుప్తంగా చెప్పాలంటే.. సోషల్ మీడియాలో ఫ్రెండ్స్, ఫాలోవర్లతో ఒక నెట్‌వర్క్‌గా ఎలా ఉంటామో ప్రొఫెషనల్‌గానూ అలాగే పరిచయాలు పెంచుకోవడాన్ని నెట్‌వర్కింగ్ అనవచ్చు. వీరిలో ఉద్యోగులు, నిపుణులు, పరిశోధకులు, ప్రొఫెసర్లు.. ఇలా ఎవరైనా ఉండవచ్చు. నెట్‌వర్కింగ్ ముఖ్య ఉద్దేశం కెరియర్‌పరంగా సాయం అందించగలిగే వారిని గుర్తించడం, వారి ద్వారా మరిన్ని పరిచయాలు, మరింత అవగాహన పెంచుకోవడం. ఇది ఎంత త్వరగా మొదలుపెడితే అంత మంచి ఫలితాలు అందుకునే అవకాశం ఉంది. కాలేజీలో ఉండగానే, ఉద్యోగ జీవితానికి తయారు కాకముందే మొదలుపెట్టడం మరింత ఉపకరిస్తుంది. దీని ద్వారా ఇండస్ట్రీ ధోరణులు ఎలా ఉన్నాయో తెలుసుకోవచ్చు.

ఉపయోగాలు

నెట్‌వర్కింగ్ మిగిలిన విద్యార్థులకంటే ఫీల్డ్‌లో మెరుగైన ప్రారంభం లభించేలా సాయం చేయగలదు. ఇది ఉద్యోగం మొదలుపెట్టకముందే అక్కడి పరిస్థితులు, ఉద్యోగుల అనుభవాలపై అవగాహన కల్పిస్తుంది. అలాగే ఆ తర్వాత జాబ్‌కు దరఖాస్తు చేసేటప్పుడు ఈ కాంటాక్ట్స్ రిఫరల్స్‌గా కూడా ఉపయోగపడతాయి. ఏదో ఒకచోట దొరికిన చిన్న ఫోన్ నంబర్ రేపు మన కలలను సాకారం చేసుకోవడంలో పెద్ద అడుగు వేసేందుకు సాయం చేయవచ్చు! నిజానికి అన్ని ఉద్యోగాలనూ కంపెనీలు బహిరంగంగా ప్రకటించవు. తక్కువ సంఖ్యలో నియామకాలు చేసేటప్పుడు, ఇతర కొన్ని పోస్టులను అంతర్గతంగానూ భర్తీ చేస్తుంటాయి. అటువంటి సమయాల్లో కంపెనీలో పరిచయాలుండటం అవకాశాలను తెచ్చిపెట్టగలదు.

చేయడం ఎలా?

మనలో చాలామంది ఇదీ అని తెలియకుండానే ఇప్పటికే నెట్‌వర్కింగ్ మొదలుపెట్టి ఉండొచ్చు. స్నేహితులతో, అధ్యాపకులతో బలమైన బంధాలు ఏర్పరుచుకోవడం ద్వారా దీన్ని ప్రారంభించి ఇంకా ముందుకు తీసుకువెళ్తూ ఉండొచ్చు. వీటికి అదనంగా ఇంటర్న్‌షిప్ చేస్తున్నప్పుడో, ప్లాంట్ విజిట్స్, ప్రాజెక్ట్స్ వంటివి చేస్తున్నప్పుడో దొరికే కాంటాక్ట్స్‌ను మెరుగుపరుచుకోవాలి. ఇక్కడ పరిశ్రమలో ముఖ్యమైన వ్యక్తులు పరిచయమయ్యే వీలుంటుంది. వీటితోపాటు హ్యాకథాన్స్, ఈవెంట్స్, ట్రేడ్ షోస్, కాన్ఫరెన్స్‌ల్లో పాల్గొనడం ద్వారా చేరాలనుకుంటున్న పరిశ్రమపై మరింత పట్టు సంపాదించవచ్చు.

ఆత్మవిశ్వాసంతో..

బయటకు వెళ్లి కొత్తవారిని కలిసినప్పుడు.. కొత్త విషయాలు తెలుసుకున్నప్పుడు.. నూతన ఉత్సాహం, ఆత్మవిశ్వాసం కలుగుతుంది. అదేసమయంలో మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ అలవడతాయి. ఇది వ్యక్తిగతంగానూ మానసికంగానూ ఎదగడానికే కాదు.. వృత్తి జీవితానికి కావాల్సిన నైపుణ్యాలు అందించడంలోనూ ముఖ్యపాత్ర పోషిస్తుంది. కొన్నిసార్లు ఇలా కలిగిన పరిచయాలు జీవితాంతం నడిచే చక్కని స్నేహబంధాలుగా కూడా వికసిస్తాయి.

▲ కొత్తగా డిగ్రీ పుచ్చుకున్నవారు పూర్వ విద్యార్థుల ద్వారా కూడా ఎన్నో విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. వారు తమ విలువైన అనుభవాలను, అవకాశాలను కొత్త వారికి అందించగలరు. వివిధ గ్రూపులు, క్లబ్‌లో చేరడం ద్వారా.. అవసరమైనప్పుడు వాలంటీర్‌గా ఉండటం ద్వారా పరిశ్రమ విషయాలు తెలుసుకునే వీలు చిక్కుతుంది. లింక్డిన్ వంటి ప్రొఫెషనల్ సోషల్ మీడియా ఖాతాల ద్వారా కూడా దీన్ని చేయవచ్చు. నిరంతరం నేర్చుకునే ఆసక్తి, కెరియర్‌లో మరింత ముందుకు వెళ్లాలన్న ఆశ ఉంటే చాలు.. నెట్‌వర్కింగ్‌తో బోలెడన్ని అవకాశాలు అందిపుచ్చుకోవచ్చు!

ఆన్‌లైన్ ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

వీడియో సొల్యూషన్స్ - ఫిజిక్స్

సంస్థ: ప్రోబ్రెయిన్
స్టైపెండ్: నెలకు రూ.4,000-8,000
దరఖాస్తు గడువు: సెప్టెంబర్ 1
అర్హతలు: ఫిజిక్స్ నైపుణ్యం
internshala.com/i/3cbffd

క్రౌడ్‌ఫండింగ్

సంస్థ: ముస్కురాహత్ ఫౌండేషన్
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 31
అర్హతలు: క్రౌడ్‌ఫండింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/e46c41

హైదరాబాద్‌లో

నర్సరీ వేర్‌హౌస్ ఆపరేషన్స్

సంస్థ: ది అఫర్డబుల్ ఆర్గానిక్ స్టోర్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 28
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ నైపుణ్యం
internshala.com/i/ce386d

మార్కెటింగ్

సంస్థ: రిజల్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 31
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, మార్కెటింగ్, సోషల్ మీడియా మార్కెటింగ్, వీడియో ఎడిటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/6cb28f

ఫీల్డ్స్ సేల్స్

సంస్థ: ఉడ్‌బాక్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 30
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటంలో నైపుణ్యం
internshala.com/i/c82b71

ఆపరేషన్స్

సంస్థ: ఉడ్‌బాక్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 30
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం
internshala.com/i/be6353

హ్యూమన్ రిసోర్సెస్ (హెచ్ఆర్)

సంస్థ: ది అఫర్డబుల్ ఆర్గానిక్ స్టోర్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 30
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, ఎంఎస్-వర్డ్ నైపుణ్యాలు
internshala.com/i/3bf4f2

కంటెంట్ రైటింగ్ తెలుగు

సంస్థ: సిద్ధి వినాయక క్రియేటివ్ ల్యాబ్స్
స్టైపెండ్: నెలకు రూ.8,000-10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 28
అర్హతలు: బ్లాగింగ్, కంటెంట్ రైటింగ్, కాపీ రైటింగ్, క్రియేటివ్ రైటింగ్, ప్రూఫ్‌రీడింగ్, రిపోర్ట్ రైటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/718d9f

ఫ్యాషన్ డిజైన్

సంస్థ: తేజస్ హరీష్ ఫర్ ఇవాల్వ్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 28
అర్హతలు: ఫ్యాషన్ డిజైనింగ్ నైపుణ్యం
internshala.com/i/732fad

బిజినెస్ డెవలప్‌మెంట్

సంస్థ: ఏవీ8ఆర్
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 28
అర్హతలు: బిజినెస్ ఎనాలిసిస్, బిజినెస్ రిసెర్చ్, కంటెంట్ రైటింగ్, క్రియేటివ్ రైటింగ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, రిసెర్చ్ అండ్ అనలిటిక్స్ నైపుణ్యాలు
internshala.com/i/97a053

ఫ్యాబ్రిక్ ఇన్-ఛార్జ్

సంస్థ: తేజస్ హరీష్ ఫర్ ఇవాల్వ్
స్టైపెండ్: నెలకు రూ.10,000-15,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 29
అర్హతలు: ఫ్యాషన్ డిజైనింగ్, ఫ్యాషన్ స్టైలింగ్, ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు
internshala.com/i/c6374b

లా/లీగల్

సంస్థ: జిగ్గర్ ఏరోస్పేస్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 28
అర్హతలు: బిజినెస్ రిసెర్చ్, క్లయింట్ రిలేషన్‌షిప్, కంటెంట్ రైటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, లేబర్ లాస్, ఎంఎస్-ఆఫీస్, ఎంఎస్-వర్డ్, రిసెర్చ్ అండ్ అనలిటిక్స్ నైపుణ్యాలు
internshala.com/i/49cefa

నరేటివ్ క్రాఫ్టింగ్

సంస్థ: ఫ్యూచర్ స్కిల్స్
స్టైపెండ్: నెలకు రూ.18,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 25
అర్హతలు: నరేటివ్ క్రాఫ్టింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/09f1f1

ఎడిటోరియల్ రైటింగ్

సంస్థ: ఫ్యూచర్ స్కిల్స్
స్టైపెండ్: నెలకు రూ.18,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 25
అర్హతలు: ఎడిటోరియల్ రైటింగ